**Eenadu**

# కానిస్టేబుల్ ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

**ఈనాడు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు కానిస్టేబుల్ (సివిల్, ఏఆర్), జైలు వార్డర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు మరో వారం గడువు పొడిగిస్తున్నట్లు ఏపీ పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్‌సింగ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీలో మొత్తం 4,548 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసేందుకు నియామక మండలి జులై 22న ప్రకటన జారీ చేసింది. దాని ప్రకారం ఆగస్టు 3వ తేదీన ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గడువు ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. వయోపరిమితి పెంపుపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోయిన నేపథ్యంలో దరఖాస్తు చేసేందుకు మరికొన్ని రోజులు గడువు పొడిగించాలని అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున వినతులు అందాయి. ఈ నేపథ్యంలోనే ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ దరఖాస్తు చేసుకునేందుకు నియామక మండలి అవకాశమిచ్చింది.